10 YEAR ANNIVERSARY 2014 - 2024

# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

సోమవారం | 4 నవంబర్ 2024 | పేజీలు 8



అక్రమ నిర్మాణంలో బాచుపల్లి "టకీలా పబ్"..




# బాచుపల్లిలో "పబ్"కల్చర్...

# ఆందోళనలో ప్రజలు

## "పబ్‌ల నిర్వహణతో.. మాదకద్రవ్యాల మత్తుకు అడ్డాలుగా మారనున్న నియోజకవర్గం..!!

- అనుమతులు లేకపోయినా..!వివిధ శాఖల సమన్వయంతో అడ్డదారుల్లో 'పబ్‌ల' నిర్వహణ..
- "టకీలా పబ్" నిర్వహిస్తున్న భవనానికి అనుమతులు రెసిడెన్షియల్.. నిర్మాణం కమర్షియల్..
- "గోల్డెన్ బర్రెల్ పేరుతో మరో కొత్త "పబ్‌కి" శ్రీకారం..! అనుమతులు లేకపోయినా..!'పబ్‌ల' నిర్వహణ..!!
- నిజాంపేట్ కార్పోరేషన్ పరిధిలోని ప్రజలను ఆందోళనకి గురి చేస్తున్న "పబ్ కల్చర్"..
- టకీలా పబ్‌పై బాచుపల్లి పోలీసులు నామమాత్రపు కేసుల నమోదు అంటూ స్థానికుల విమర్శలు..
- పబ్ కల్చర్‌ను వ్యతిరేకిస్తున్న స్థానికులు.. ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్..
- మాదకద్రవ్యాల నుంచి యువతను కాపాడాలని ముఖ్యమంత్రికి స్థానికుల విజ్ఞప్తి..
- గత అక్టోబర్ 25న సైబరాబాద్ కమిషనర్ ఆఫ్ పోలీస్‌కి ఫిర్యాదు చేసినా చర్యల్లేవని ఆవేదన..

బాచుపల్లిలో "గోల్డెన్ బర్రెల్ పబ్"







-2లో

మాధవ్ పత్తి..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, నవంబర్ 3:**

తెలంగాణ రాష్ట్రంలో..! హైదరాబాద్ మహానగరంలో ప్రభుత్వ భూముల కబ్జాలైనా..! చెరువులు కట్టుకాలువల ఆక్రమణలైనా..! అక్రమ నిర్మాణాలైనా..! అసాంఘిక కార్యకలాపాల ప్రోత్సాహానికైనా..! విచ్చలవిడిగా మద్యం విక్రయించే బెల్టు షాపులు మొదలుకొని..! "పబ్ కల్చర్" నిర్వహణ వరకు..! వివిధ శాఖలకి చెందిన సంబంధిత అధికారుల సమన్వయం తోనే ప్రోత్సహిస్తున్నారని సర్వత్రా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా గల్లీ గల్లీలో బఠాణీల వలె విక్రయించే..! గంజాయి రవాణాను అరికట్టడానికి పోలీసులు విశ్వప్రయత్నం చేస్తున్నారు.. గంజాయితో ఆశిష్ ఆయిల్, చాక్లెట్ లాంటి మత్తుపదార్థాలు తయారు చేస్తూ పోలీసులకు సవాలుగా మారింది.. ఈ నేపథ్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట కార్పోరేషన్ పరిధిలో..! ముఖ్యంగా ఎడ్యుకేషన్ హబ్ బాచుపల్లిలో యువతను పెడదారి పట్టించే "పబ్ కల్చర్" ప్రారంభించడం స్థానికులను భయాందోళనకు గురిచేస్తుంది.. అత్యధిక విద్యాసంస్థలు ఉన్న బాచుపల్లి ప్రాంతాన్ని ఎంచుకుని అక్రమంగా "పబ్‌లు" నిర్వహించడం, విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఆందోళన కలిగిస్తుంది.. మత్తుకి బానిసై తమ పిల్లలు ఏమై పోతారోనని దిగులు చెందుతున్నారు.. బాచుపల్లిలో నూతనంగా అక్రమంగా వెలసిన "టకీలా పబ్" అండ్ "గోల్డెన్ బర్రెల్ పబ్"లపై "పెన్ పవర్" ప్రత్యేక కథనం..

---

# బీసీ కులగణనపై తన నివాసంలో సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి



- కులగణనకు ప్రత్యేక కమిషన్ ఉండాలన్న ఆర్.కృష్ణయ్య
- కృష్ణయ్య విజ్ఞప్తిని పరిశీలించాలన్న తెలంగాణ హైకోర్టు
- హైకోర్టు ఆదేశాలపై మంత్రివర్గ సహచరులతో చర్చించిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణలో బీసీ కులగణనపై సీఎం రేవంత్ రెడ్డి నేడు తన నివాసంలో సమీక్ష నిర్వహించారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, శ్రీధర్ బాబు, సంబంధిత అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. కులగణన అంశంలో తెలంగాణ హైకోర్టు తీర్పుపై ఈ సమావేశంలో చర్చించారు.

-3లో

# ఈసారి మంత్రి పొంగులేటిని టార్గెట్ చేసిన ఏలేటి మహేశ్వర్ రెడ్డి

- తెలంగాణకు కొత్త సీఎం వస్తారని ఇటీవల వ్యాఖ్యానించిన ఏలేటి
- తాజాగా, పొంగులేటికి పదవీగండం ఉందంటూ జోస్యం
- ఈడీ దాడుల కారణంగా పదవిని కోల్పోతారని వెల్లడి

-3లో



# బాచుపల్లిలో "పబ్" కల్చర్.. ఆందోళనలో ప్రజలు..








పెన్ పవర్

పెన్ పవర్
తెలంగాణ రౌండప్
20 అక్టోబర్ 2024

టకీలా... వ్యాపారం చేస్తోందెలా..?


పెన్ పవర్

2 తెలంగాణ రౌండప్ TELANGANA ROUNDUP పెన్ పవర్ 20 ఆదివారం, అక్టోబర్ 2024

టకీలా.. వ్యాపారం చేస్తోందెలా..?


పెన్ పవర్

25 శుక్రవారం, అక్టోబర్ 2024 పెన్ పవర్ తెలంగాణ రౌండప్ TELANGANA ROUNDUP 3

నిజాంపేట్ కార్పోరేషన్‌లో.. కలవర పెడుతున్న "పబ్‌లు"..

## యువతను పెడదారి పట్టించే "పబ్ కల్చర్"..

యువతను మాదకద్రవ్యాల వైపు మళ్ళించే పబ్ కల్చర్‌ని తక్షణమే నిర్మూలించాలని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. యువత ఆశయాలను, చిన్నాభిన్నం చేసే వ్యాపారాత్మక పబ్ కల్చర్‌ని బాచుపల్లిలో పూర్తిగా రద్దు చేయాలని, ముక్త కంఠంతో వ్యతిరేకిస్తున్నారు.. పబ్‌ల మాటున, మాదకద్రవ్యాలు సేవించి మత్తుపదార్థాలకి బానిసలుగా మారుతున్నారు.. ర్యాలీలు, నిరసనలు తెలిపినా, ప్రభుత్వాల చర్యలు తాత్కాలికంగానే ఉంటున్నాయి.. ఒకటి రెండు పబ్‌లపై దాడులు నిర్వహించి చేతులు దులుపుకుంటున్న అధికారులు.. నగర శివారు ప్రాంతాలకు పబ్ కల్చర్ తరలింపుకు అధికారులు పరోక్షంగా సహకరిస్తున్నారని విమర్శలు ఎన్నో ఉన్నాయి..!! బాచుపల్లి లోని " టకీలా పబ్" అండ్ "గోల్డెన్ బర్రెల్" పబ్‌లపై ఫిర్యాదులు అందినప్పటికీ, నియంత్రించక పోగా..! ఎక్సైజ్ శాఖ తప్పుడు అనుమతులు జారీ చేయడంపై సర్వత్రా ఆగ్రహజ్వాలలు రగులుతున్నాయి.. ఈ పబ్ కల్చర్ తమ కార్పొరేషన్ పరిధిలో వద్దు బాబోయ్ అంటూ బెంబేలెత్తి పోతున్నారు.. కేవలం ట్రేడ్ లైసెన్స్‌కి దరఖాస్తు చేసుకున్న రసీదుతోనే ఎక్సైజ్ కమిషనర్ గుడ్డిగా అనుమతులు జారీ చేయడం విశేషం..

- మొదటి పేజి తరువాయి
మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పబ్ కల్చర్‌ని ప్రభుత్వమే ప్రోత్సహిస్తుందా..? పబ్‌ల నిర్వహణకు అనుమతుల సంగతి అధికారులు తేలుస్తారు అనుకుందాం సరే..!! యువత చెడు వ్యసనాలకు బానిసైతే..? ఎవరు బాధ్యత వహిస్తారు..? ఇలాంటి తప్పుడు పబ్‌లని ఆరంభంలో అరికడితేనే యువతను చెడు వ్యసనాలకి దూరంగా ఉంచవచ్చని భావిస్తున్నారు.. హెచ్ఎండిఏ నుండి ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ లేకపోయినప్పటికీ..! పబ్‌కి మున్సిపల్ ట్రేడ్ లైసెన్స్ కూడా లేకపోయినా.. అవగాహనా రాహిత్యంతో బాచుపల్లిలో "టకీలా పబ్‌కి" గుడ్డిగా పర్మిషన్ ఇచ్చిన ఎక్సైజ్ కమిషనర్..
సందిట్లో సడేమియా అన్నట్టు, పాత బార్ అండ్ రెస్టారెంట్‌ని కొత్తగా "గోల్డెన్ బర్రెల్ పబ్" పేరుతో ప్రారంభించడం యువతను చెడు వ్యసనాల వైపు మళ్లించడానికే అంటూ స్థానికులు ఆరోపిస్తున్నారు.. యువత భవిష్యత్తును కాలరాసే బాచుపల్లి "పబ్ కల్చర్"పై తక్షణమే చర్యలు చేపట్టాలని వేడుకుంటున్నారు..

## బార్ అండ్ రెస్టారెంట్‌ని.. "గోల్డెన్ బర్రెల్ "పబ్‌గా"..

బాచుపల్లిలోని "పబ్‌ల నిర్వహణ"పై అధికారులు పారదర్శకతతో చర్యలు చేపట్టడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.. ముఖ్యంగా యువతను మాదకద్రవ్యాల వైపు మళ్ళించే అత్యంత ప్రమాదకర పబ్‌లను రూపుమాపే యోచనతో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం.. హైదరాబాద్ శివార్లలో ఎలాంటి అనుమతులు లేకుండా, నూతన పబ్‌లను ప్రారంభిస్తుంటే..! సంబంధిత అధికారులు పట్టింపు లేకుండా వ్యవహరించడం స్థానికుల్లో ఆందోళన కలిగిస్తున్న అంశం..
ఆడ,మగ తేడా లేకుండా యువత ఈ పబ్ కల్చర్‌కి అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకుంటున్నారు..! ఈ నేపథ్యంలో పోటీపడి నూతనంగా "పబ్‌లు" ప్రారంభించడం స్థానికులకి సవాల్‌గా మారాయి..టకీలా పబ్‌పై బాచుపల్లి పోలీసులు కేసునమోదు చేసినప్పటికీ..! ఏమాత్రం భయపడకుండా..! ఎలాంటి అనుమతులు లేకుండా కొత్తగా మరో పబ్ "గోల్డెన్ బర్రెల్"పబ్‌ని ప్రారంభించడం విశేషం.. గతంలో బార్ అండ్ ఫ్యామిలీ రెస్టారెంట్‌గా ఉన్న గోల్డెన్ బర్రెల్‌లో అదనంగా "పబ్" జోడించారు.. కేవలం విద్యార్థులను టార్గెట్ చేసి పబ్ నిర్వాహకులు వ్యాపారం చేస్తున్నారనే విమర్శలూ లేక పోలేదు..

## అక్రమ భవనంలో "టకీలా పబ్" నిర్వహణ..

బాచుపల్లి "టకీలా పబ్"కి సరైన అనుమతులు లేకుండానే "పబ్" నిర్వహిస్తున్న భవనాన్ని..! అక్రమ పబ్‌ను సీజ్ చేయాలని స్థానికులు డిమాండ్ చేశారు.. మాదకద్రవ్యాలకి, చెడువ్యసనాలకు, నిలయమైన పబ్ కల్చర్‌ను కుత్బుల్లాపూర్, బాచుపల్లి నుండి తరికొట్టాలని హెచ్చరించారు.. వెంటనే చర్యలు తీసుకోవాలని కార్పొరేషన్ మేనేజర్‌కి ఫిర్యాదు చేసినా చర్యలు శూన్యం.. సర్వే నెంబర్ 57, ప్లాట్ నెంబర్ 61/P, బాచుపల్లి మెయిన్ రోడ్డులో హెచ్ఎండిఏ (019474/%MED/R1/U6/HMDA/23012019) 5 G+5 , రెసిడెన్షియల్ నిర్మాణానికి అనుమతులు తీసుకొని కమర్షియల్ నిర్మాణం చేపట్టడమే గాక..! నిబంధనలకు విరుద్ధంగా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకి పాల్పడుతున్నారు..! బిల్డింగ్‌కి "ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ తీసుకోకుండానే రెస్టారెంట్‌తో పాటు, పబ్ నిర్వహిస్తుండటంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.. నిబంధనలకు ప్రకారం రెసిడెన్షియల్ భవనంలో నివాసానికి, హెచ్ఎండిఏ అనుమతుల ప్లాన్ ప్రకారమే నిర్మించాలి.. కానీ అలా కాకుండా కమర్షియల్ కోసం అక్రమంగా నిర్మించడమే కాకుండా, ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ పొందకుండానే సదరు బిల్డింగ్ కమర్షియల్‌గా వ్యాపారానికి లీజుకి ఇవ్వడం గమనార్హం.. అదేవిధంగా బార్ అండ్ రెస్టారెంట్, పబ్ ఏర్పాటు చేయాలంటే కమర్షియల్ బిల్డింగ్ ప్లాన్ మరియు చుట్టుపక్కల
స్కూల్ మందిరాలకి దూరంగా ఉండేటట్లు, బ్లూ ప్రింట్, బిల్డింగ్ ఎన్వోసీ అన్ని సర్టిఫికెట్లు ఉంటే మాత్రమే పబ్‌కి అనుమతి ఉంటుంది.. రెసిడెన్షియల్ అనుమతితో కమర్షియల్ నిర్మాణంపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. సదరు బిల్డింగును తక్షణమే సీజ్ చేయాలని, అదేవిధంగా హెచ్ఎండిఏ అనుమతులను నిబంధనకు విరుద్ధంగా నిర్మించినందున, అనుమతులు రద్దు చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు.. సమాజం చెడు మార్గంలో పట్టించే పబ్ కల్చర్ వల్ల గ్రామీణ వాతావరణం కలిగిన నిజాంపేట్ కార్పొరేషన్‌లో దీని ఏర్పాటు వల్ల చదువుకునే విద్యార్థులు మత్తు పదార్థాలు, డ్రగ్‌కి బానిసలయ్యే అవకాశం ఉందని స్థానికుల ఆవేదన..

# మేడ్చల్ జిల్లా డిఎంహెచ్ఓ.. డా.టి.రఘునాథ్ స్వామికి సన్మానం..







నోవోటెల్‌లో 'థానా' ఆధ్వర్యంలో డా.టి.రఘునాథ్ స్వామికి సన్మానం..




- తెలంగాణ హాస్పిటల్ అండ్ నర్సింగ్ హెూమ్స్ అసోసియేషన్ (థానా)ఆధ్వర్యంలో..
- హైదరాబాద్ నోవోటెల్‌లో నిర్వహించిన థానా- 2024 కార్యక్రమంలో 'డిఎంహెచ్ఓ'కి సన్మానం..
- రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర నాయక్ సమక్షంలో ఈ సత్కారం..
- మేడ్చల్ జిల్లాలో డాక్టర్ టి.రఘునాథ్ స్వామి, పలు ఆరోగ్య కార్యకలాపాల్లో విశిష్ట సేవలకు గుర్తింపు..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, నవంబర్ 3:** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డిఎంహెచ్ఓ టి.రఘునాథ్ స్వామి జిల్లాలో చేసిన విశిష్ట సేవలను గుర్తించి 'తానా' ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.. హైదరాబాద్ నోవోటెల్‌లో ప్రముఖ ఆరోగ్య సంస్థల సంఘం, తెలంగాణ హాస్పిటల్ అండ్ నర్సింగ్ హెూమ్స్ అసోసియేషన్ (తానా) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ టి.రఘునాథ్ స్వామిని (THANACON-2024) సత్కరించారు.. తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర నాయక్ సమక్షంలో, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి
డాక్టర్ టి. రఘునాథ్ స్వామిని సన్మానించి పురస్కారం అందజేశారు..డాక్టర్ టి.రఘునాథ్ స్వామి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో పలు ఆరోగ్య కార్యకలాపాల్లో ఆయన చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ గౌరవం లభించింది.. ఈ ప్రాంతంలో ప్రజారోగ్య రంగంలో, ముఖ్యంగా ఆరోగ్య సంరక్షణ, మెరుగైన వైద్య సేవల అందుబాటులోకి తీసుకురావడం, వైద్య సౌకర్యాలు అందించడం వంటి కార్యకలాపాలలో ఆయన చేసిన కృషి అభినందనీయం.. నివారణ చర్యలు, సామూహిక ఆరోగ్య భద్రతకు సంబంధించిన కార్యక్రమాల అమలులో ఆయన తన అపూర్వమైన నిబద్ధతను ప్రదర్శించారు..డా టి రఘునాథ్ స్వామి మాట్లాడుతూ ప్రజలకు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో వైద్య సేవలు అందించే దిశగా ఆయనకి తోడ్పాటును అందించిన ప్రతి అధికారికి, సిబ్బందికి కృతజ్ఞత తెలిపారు.

## ఈసారి మంత్రి పొంగులేటిని టార్గెట్ చేసిన ఏలేటి మహేశ్వర్ రెడ్డి

హైదరాబాద్ పెన్ పవర్:ఇటీవల తెలంగాణ సీఎం పదవి మార్పు ఉంటుందని, కాంగ్రెస్ హైకమాండ్ తెలంగాణకు కొత్త సీఎంను నియమిస్తుందని వ్యాఖ్యానించి దుమారం రేపిన బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి... ఈసారి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని టార్గెట్ చేశారు.
పొంగులేటికి త్వరలోనే పదవీ గండం తప్పదని అన్నారు. ఇటీవల ఈడీ దాడుల కారణంగా, పొంగులేటి పదవి కోల్పోతారని జోస్యం చెప్పారు. హన్మకొండలోని హంటర్ రోడ్డులో ఉన్న బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏలేటి మహేశ్వర్ రెడ్డి నేడు మీడియాతో మాట్లాడారు.
రాష్ట్రంలో సీఎంకు, మంత్రులకు మధ్య సమన్వయం సత్సంబంధాలు లేవని విమర్శించారు. ఎన్నికల వేళ ఇచ్చిన 420 హామీలను అమలు చేయకుండా, ప్రధాని మోదీకి రేవంత్ రెడ్డి లేఖ రాయడం సరికాదని అన్నారు.

## బీసీ కులగణనపై తన నివాసంలో సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి

- మొదటి పేజి తరువాయి
కులగణన కోసం ప్రత్యేక కమిషన్ వేయాలంటూ బీసీ సంఘం నేత ఆర్.కృష్ణయ్య కోరుతుండగా... కృష్ణయ్య విజ్ఞప్తిని వెంటనే పరిశీలించాలని హైకోర్టు తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది. వారంలోగా దీనిపై నిర్ణయం వెలువరించాలని స్పష్టం చేసింది.
హైకోర్టు ఆదేశాలపై సీఎం రేవంత్ రెడ్డి క్యాబినెట్ సహచరులతో చర్చించారు. హైకోర్టు ఆదేశాలపై రేపటిలోగా చర్యలు తీసుకోవాలంటూ, ప్రత్యేక కమిషన్ ఏర్పాటుపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. వెనుకబడిన కులాల గణనకు తమ ప్రభుత్వం నిబద్ధతో పనిచేస్తుందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.
టీపీసీసీ మహేశ్ కుమార్ గౌడ్ కూడా ఈ సమీక్షకు హాజరయ్యారు.

## ఆసుపత్రి బెడ్‌పై వ్యక్తి మృతి.. గర్భిణి అయిన అతడి భార్యతో బెడ్ కడిగించిన వైద్యులు..



హైదరాబాద్ పెన్ పవర్:ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మరణిస్తే.. బెడ్‌పై ఉన్న రక్తపు మరకలను ఐదు నెలల గర్భిణి అయిన అతడి భార్యతో కడిగించారు. మధ్యప్రదేశ్‌లోని డిండోరీ జిల్లా గర్దాసారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అక్టోబర్ 31న జరిగిందీ అమానుష ఘటన. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ కావడంతో దేశవ్యాప్తంగా ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. ఈ ఘటన పూర్వాపరాల్లోకి వెళ్తే.. జిల్లాలోని గిరిజన గ్రామమైన లాల్‌పూర్‌లో గురువారం ఓ భూవివాదానికి సంబంధించి నలుగురు వ్యక్తులపై కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో తండ్రి, ఓ కుమారుడు అక్కడికక్కడే మరణించగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వారిని ఆసుపత్రికి తరలించగా అదే రోజు శివరాజ్ మరావి (40) అనే వ్యక్తి మరణించాడు. దీంతో బెడ్‌పై ఉన్న రక్తపు మరకలను ఆసుపత్రి సిబ్బంది.. గర్భిణి అయిన ఆయన భార్యతో కడిగించారు. అసలే భర్తను కోల్పోయి దుఃఖంలో ఉన్న ఆమెతో బెడ్‌ను కడిగించడం వివాదాస్పదమైంది. ఆమె బెడ్‌ను కడుగుతున్న వీడియో వైరల్ కావడంతో ప్రభుత్వంపై విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో దిద్దుబాటు చర్యలు చేపట్టిన ప్రభుత్వం.. వైద్యుడు, ఇద్దరు నర్సులను సస్పెండ్ చేశారు. మిగతా సిబ్బందికి నోటీసులు జారీచేశారు. ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చంద్రశేఖర్ సింగ్‌ను కరంజియా కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు ట్రాన్స్‌ఫర్ చేశారు.

## రెండేళ్ల బాలుడిని ఇంట్లో నుంచి లాక్కొచ్చి వీధి కుక్కల దాడి



హైదరాబాద్ పెన్ పవర్:హైదరాబాద్ లో ఇంటి ఆరుబయట ఆడుకుంటున్న రెండున్నర ఏళ్ల బాలుడిపై ఆదివారం వీధి కుక్కలు దాడి చేశారు. అల్లాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజా ప్రతాప్ నగర్‌లో బాలుడు ఇంటి ముంగిట ఆడుకుంటున్నాడు. కుక్కలు తన వైపుకు వీధి కుక్కలు రావడం చూసి భయపడి బాలుడి ఇంట్లోకి పరుగెత్తాడు. అయినా కూడా కుక్కలు బాలుడిని ఇంటో నుంచి లాక్కొచ్చి దాడి చేయడం ప్రారంభించాయి.ఒక్కసారిగా నాలుగు శునకాలు బాలుడిపై విరుచుకుపడ్డాయి. బాబు ఏడుపు విని ఇంట్లో నుంచి కుటుంబ సభ్యులు పరుగున వచ్చారు. దీంతో బాలుడు ప్రాణాలతో బయటపడ్డాడు. బాలుడికి తీవ్ర గాయాలు కావడంతో లకిడికపూల్ లోని నీలోఫర్ హాస్పిటల్ కి చికిత్స కోసం తరలించారు. ప్రస్తుతం బాలుడి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది.

# చెన్నై ఎయిర్ పోర్టులో శాటిలైట్ ఫోన్ తో పట్టుబడిన అమెరికా జాతీయుడు

- భారత్ లో వ్యక్తిగత అవసరాలకు శాటిలైట్ ఫోన్లు వాడడం నిషిద్ధం
- 26/11 ఉగ్రదాడుల అనంతరం కేంద్రం కీలక నిర్ణయం
- చెన్నై నుంచి సింగపూర్ వెళుతున్న అమెరికన్ వద్ద శాటిలైట్ ఫోన్ గుర్తింపు



హైదరాబాద్ పెన్ పవర్:ఓ అమెరికా పౌరుడు ఇవాళ చెన్నై ఎయిర్ పోర్టులో శాటిలైట్ ఫోన్ తో పట్టుబడ్డాడు. అతడి పేరు డేవిడ్ (55). ఈ వేకువ జామున సింగపూర్ వెళుతుండగా అతడి వద్ద శాటిలైట్ ఫోన్ ఉన్నట్టు సీఐఎస్ఎఫ్ బలగాలు గుర్తించాయి. దాంతో ఆ అమెరికా జాతీయుడిని అదుపులోకి తీసుకున్న అధికారులు, అతడి నుంచి శాటిలైట్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. అనంతరం, విచారణ కోసం ఆ వ్యక్తిని ఎయిర్ పోర్టు పోలీసులకు అప్పగించారు. తాను అమెరికా నుంచి న్యూఢిల్లీ వచ్చానని, ఆ తర్వాత అండమాన్ వెళ్లానని, కానీ ఎవరూ శాటిలైట్ ఫోన్ గురించి ప్రశ్నించలేదని ఆ వ్యక్తి తెలిపాడు. భారత్ లో శాటిలైట్ ఫోన్లు వ్యక్తిగతంగా వినియోగించడం నిషిద్ధమని, దేశవ్యాప్తంగా ఎయిర్ పోర్టుల్లో వాటిపై నిషేధం ఉందని చెన్నై ఎయిర్ పోర్టు అధికారులు వెల్లడించారు. 26/11 ముంబయి ఉగ్రదాడుల సమయంలో టెర్రరిస్టులు శాటిలైట్ ఫోన్ల ద్వారానే సమన్వయం చేసుకుంటూ నరమేధం సృష్టించారు. అప్పటి నుంచి కేంద్ర హోంశాఖ, బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ (బీసీఏఎస్) దేశంలో శాటిలైట్ ఫోన్లను వ్యక్తిగత అవసరాలకు వినియోగించడంపై నిషేధం విధించాయి. కేంద్ర ప్రభుత్వం, టెలికాం శాఖ నుంచి ప్రత్యేక అనుమతులు ఉంటేనే భారత్ లో శాటిలైట్ ఫోన్లు ఉపయోగించడం సాధ్యపడుతుంది.

# ఈసారి హిందీ భాషపై స్పందించిన ఉదయనిధి స్టాలిన్

- హిందీ భాషకు తమిళనాడు వ్యతిరేకం కాదు కానీ దాన్ని బలవంతంగా రుద్దడానికే వ్యతిరేకమని పేర్కొన్న ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి
- బలవంతంగా భాషను రుద్దడానికి వ్యతిరేకంగా పుట్టుకొచ్చినవే ద్రవిడ ఉద్యమాలు
- భాష, సంస్కృతిని రక్షించుకోవడానికి ఐక్య ఉద్యమాలు అవసరం అని పేర్కొన్న ఉదయనిధి



హైదరాబాద్ పెన్ పవర్:తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ ప్రాంతీయ భాషల రక్షణపై కీలక వ్యాఖ్యలు చేశారు. హిందీ భాషకు తమిళనాడు వ్యతిరేకం కాదని పేర్కొన్న ఆయన .. దాన్ని బలవంతంగా రుద్దడానికి మాత్రమే వ్యతిరేకమని చెప్పుకొచ్చారు. మనోరమ డెయిలీ గ్రూప్ నిర్వహించిన ఆర్ట్ అండ్ లిటరేచర్ ఫెస్టివల్ లో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. బలవంతంగా భాషను రుద్దడానికి వ్యతిరేకంగా పుట్టుకొచ్చినవే ద్రవిడ ఉద్యమాలు అని చెప్పారు. దక్షిణాది తరహాలో ఉత్తరాది రాష్ట్రాల్లో సినీ పరిశ్రమలు లేకపోవడం పెద్ద మైనస్‌గా పేర్కొన్నారు. ఒక వేళ ఆయా రాష్ట్రాలు తమ సొంత భాషను రక్షించుకోలేకపోతే హిందీ ఆ స్థానాన్ని ఆక్రమించే అవకాశం ఉందని అన్నారు. జాతీయవాదం శాస్త్రీయ దృక్పథాన్ని ప్రచారం చేయడానికి ద్రవిడ నాయకులైన అన్నాదురై, కరుణానిధి వంటి వారు తమిళ సాహిత్యాన్ని విస్తృతం చేశారని అందుకే వారు ప్రజల్లో మంచి గుర్తింపు పొందారని అన్నారు. హిందీ మాట్లాడని రాష్ట్రాల్లో ఇప్పటికీ హిందీని బలవంతంగా రుద్దేందుకు జాతీయవాదులు ప్రయత్నిస్తున్నారంటూ పరోక్షంగా బీజేపీపై విమర్శలు చేశారు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో ప్రాంతీయ భాషలను, సంస్కృతిని రక్షించుకోవడానికి ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని ఉదయనిధి అన్నారు.

# ఛత్తీస్ గఢ్ లో ఘోర ప్రమాదం.. ఎనిమిది మంది మృతి..

హైదరాబాద్ పెన్ పవర్:ఛత్తీస్ గఢ్ లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా వెళుతున్న కారు అదుపుతప్పింది. రోడ్డు పక్కనే ఉన్న చెరువులోకి దూసుకెళ్లింది. దీంతో అందులో ప్రయాణిస్తున్న ఎనిమిది మంది చనిపోయారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం తెల్లవారుజామున బలరామ్ పూర్ లో ఈ ప్రమాదం జరిగింది. లరిమా నుంచి సూర్జాపూర్ వెళుతున్న ఓ కారు అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న చెరువులో పడిపోయింది.స్థానికులు సమాచారం అందించడంతో అక్కడికి చేరుకున్న పోలీసులు.. క్రేన్ సాయంతో కారును బయటకు తీశారు. కారులో డ్రైవర్ సహా ఎనిమిది మంది ఉన్నారని పోలీసులు తెలిపారు. కారు నీట మునగడంతో ఊపిరి ఆడక ఆరుగురు కారులోనే చనిపోయారని చెప్పారు. మరో ఇద్దరిని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో తుదిశ్వాస వదిలారని వివరించారు. మరణించిన వారిలో ఓ మహిళ, మరో చిన్నారి ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ప్రమాదంపై విచారణ జరుపుతున్నామని తెలిపారు.



# ఎస్సైని కాల్చి చంపిన కానిస్టేబుల్... మణిపూర్ లో ఘోరం

- ఇద్దరి మధ్య వాగ్వాదం.. కాల్పులు జరిపిన కానిస్టేబుల్
- స్పాట్ లోనే ఎస్సై మృతి
- కానిస్టేబుల్ ను అరెస్టు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు



**హైదరాబాద్ పెన్ పవర్:**తన పైఅధికారితో వాదన పెట్టుకున్న ఓ కానిస్టేబుల్ ఆవేశం పట్టలేక కాల్పులు జరిపాడు. తన సర్వీస్ రైఫిల్ తో పాయింట్ బ్లాక్ రేంజ్ లో ఎస్సైపై కాల్చాడు. దీంతో కుర్చీలో కూర్చున్న ఎస్సై అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు. మణిపూర్ లోని జిరిబామ్ జిల్లాలో శనివారం చోటుచేసుకుందీ ఘోరం. కాల్పులు జరిపిన కానిస్టేబుల్ ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మణిపూర్ లో కొంతకాలంగా అల్లర్లు జరుగుతున్న విషయం తెలిసిందే. దీంతో పలు గ్రామాల్లో పోలీస్ పోస్ట్ లు ఏర్పాటు చేసి హింస చెలరేగకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. జిరిబామ్ జిల్లా మాంగ్ బంగ్ గ్రామంలోని పోలీస్ పోస్ట్ లో కానిస్టేబుల్ బిక్రమ్ జిత్ సింగ్, ఎస్సై షా జహాన్ విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ క్రమంలోనే శనివారం వారిద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. ఇది కాస్తా ముదరడంతో కానిస్టేబుల్ బిక్రమ్ జిత్ సింగ్ తీవ్ర ఆగ్రహానికి లోనయ్యాడు. ఆ కోపంలోనే తన సర్వీస్ రైఫిల్ తీసుకుని ఎస్సై షా జహాన్ పై కాల్పులు జరిపాడు. దీంతో కుర్చీలో కూర్చుని ఉన్న షా జహాన్ కు బుల్లెట్ గాయమైంది. చాలా దగ్గరి నుంచి బుల్లెట్ తాకడంతో షా జహాన్ అదే కుర్చీలో తుదిశ్వాస వదిలాడు. పోలీస్ పోస్ట్ లోని మిగతా సిబ్బంది బిక్రమ్ జిత్ ను అదుపులోకి తీసుకుని ఉన్నతాధికారులకు సమాచారం అందించారు.

కాగా, కానిస్టేబుల్, ఎస్సైల మధ్య వాగ్వాదానికి కారణమేంటనే విషయం ఇంకా తెలియరాలేదని ఉన్నతాధికారులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు వివరించారు.

# నాడు జగన్... నేడు చంద్రబాబు.. సేమ్ టు సేమ్ జరిగిందా..?

**హైదరాబాద్ పెన్ పవర్:**ఏపీలో ఏదో జరిగిపోతోందని.. రాష్ట్రం అప్పుల మయం అయిపోతోందని పెద్ద ఎత్తున విమర్శలు వచ్చిన విషయం గుర్తుంది కదా! వైసీపీ హయాంలో టీడీపీ నాయకులు, జనసేన నాయకులు ఊరూ వాడా ప్రచా రం చేసిన విషయం గుర్తుంది కదా! ఏపీని శ్రీలంకతో కొన్ని రోజులు, ఉగాండా వంటి అత్యంత దుర్భర ఆఫ్రికన్ దేశంతో మరికొన్ని రోజులు పోలుస్తూ... నాయకులు పెద్ద ఎత్తున విమర్శలు చేశారు. జగన్ జమానా అప్పులు ఖజానా నినాదాన్ని కూడా ఊరూ వాడా ప్రచారం చేశారు.కట్ చేస్తే.. ఈ విషయం ఒక్కటే కాదు.. పోలవరం ప్రాజెక్టు విషయంలోనూ.. ఇలానే ప్రచారం జరిగింది. ఈ ప్రాజెక్టు ఎత్తును జగన్ తగ్గించేస్తున్నారని, ఇక, ఇది ఒక మధ్యతరహా ప్రాజెక్టుగానే (ప్రకాశం బ్యారేజీ టైపు) మారిపోనుందని కూడా చెప్పుకొచ్చారు. కేంద్రంతో లాలూచీ పడ్డారని కూడా వ్యాఖ్యానించారు. గుండెలు బాదుకున్నారు. కన్నీరు పెట్టుకోలేదు అంతే! కథ ఇక్కడితో కూడా ముగియలేదు. గౌతం అదానీకి రాష్ట్రాన్ని అమ్మేస్తున్నారని కూడా వ్యాఖ్యానించారు.రోజూ అవే విమర్శలు. అవే కథనాలు. అవే వార్తలతో రాష్ట్ర వ్యాప్తంగా హోరెత్తించారు. ఇక్కడ యూటర్న్ తీసుకుంటే.. ఇప్పుడు ఇవే కథనాలు, ఇవే విమర్శలు అటు వైసీపీ శిబిరం నుంచి వినిపిస్తున్నాయి. రాష్ట్రా న్ని కూటమి ప్రభుత్వం అప్పులు మయం చేస్తోందని, వచ్చిన నాలుగు మాసాల్లోనే 72 వేల కోట్ల అప్పులు చేశారని వైసీపీ అనుకూల మీడియా ప్రచారం చేస్తోంది. అంతేకాదు.. పోలవరం గురించి



గత నాలుగు రోజులుగా కథనాలురా స్తూనే ఉన్నాయి. ఎత్తు తగ్గించేస్తున్నారని.. బ్యారేజీ అయిపోయిందని కూడా రాసుకొ చ్చారు.ఇక, ఇదేసమయంలో అదానీకి చంద్రబాబు రాష్ట్రాన్ని రాసిచ్చేస్తున్నారని వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. మొత్తంగా చూస్తే.. అటు పక్షం ఇటు, ఇటు పక్షం అటు మారింది. విషయం మాత్రం అలానే ఉంది. దీనికి కారణం.. అధికారం దక్కించుకోవడం ఒకరి పక్షం, చేజారిన పక్షం ఇంకొకటి. కానీ, వాస్తవం మాత్రం.. ఎప్పుడూ జరిగేదే. అది కేంద్రం నిర్దేశించేదే. అన్ని రాష్ట్రాలకూ అప్పులు చేసుకునే వెసులు బాటు కేంద్రమే కల్పించింది. కాబట్టి అప్పుడైనా.. ఇప్పుడైనా అప్పులు తప్పవు.అదానీకి ప్రాజెక్టులు అప్పగిస్తే.. మోడీ కళ్లలో ఆనందం కోసం .. ఆనాడు జగన్ వ్యవహరించారు. ఇప్పుడు కూడా సేమ్ టు సేమ్ జరుగుతోంది. అలానే.. పోలవరం ఎత్తు విషయంలో వివాదం లేకుండా కేంద్రం చేసిన మధ్యే మార్గ నిర్ణయం ఎత్తు తగ్గింపు. తద్వారా.. ఒడిశా, తెలంగాణల నుంచి వస్తున్న వివాదాలకు చెక్ పెట్టింది. ఇది ఎప్పుడు జరిగినా.. కేంద్రం తీసుకున్న నిర్ణయానికే ఏపీ కట్టుబడాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ విషయాలు సామాన్య ప్రజలకు తెలియదు. కానీ, రాజకీయంగా మాత్రం ఈ విషయాలు ఇరు పక్షాలకు ఆయుధాలుగానే మారాయి. అంతే తేడా..!

# టీటీడీ బోర్డు నిర్ణయంపై రాజాసింగ్ ఏమన్నారంటే?



**హైదరాబాద్ పెన్ పవర్:** అసదుద్దీన్ వ్యాఖ్యలకు బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. వార్తల్లో కనిపించేందుకే అసదుద్దీన్ అప్పుడప్పుడు మాట్లాడతారంటూ రాజాసింగ్ మండి పడ్డారు. తిరుమల తిరపతి దేవస్థానంలో హిందువులే పనిచేయాలనడం కరెక్టే నని, టీటీడీ చైర్మన్ మంచి నిర్ణయం తీసుకున్నారని రాజాసింగ్ కితాబిచ్చారు.

**అసద్ కు కౌంటర్...**

వక్ఫ్‌బోర్డ్‌తో తిరుమల తిరుపతి దేవస్థానాన్ని ఒవైసీ పోల్చడం సరికాదన్న రాజాసింగ్ 1947లో వక్ఫ్‌బోర్డ్ భూములు ఎన్ని ఉన్నాయని ప్రశ్నించారు. హిందూ రైతుల నుంచి భూములు కబ్జా చేశారంటూ రాజాసింగ్ మరో సంచలన వ్యాఖ్యలు చేశారు. వక్ఫ్ భూములపై మంచి చట్టం రాబోతోందంటూ రాజాసింగ్ తెలిపారు.

# నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి అలక: గౌరవం లేనందున వేదిక వీడారు.



**హైదరాబాద్ పెన్ పవర్:**నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వేదిక పై నుంచి వెళ్లిపోయారు. తనకు అవమానం జరిగిందని భావించి ఆయన అలిగి వెళ్లిపోవడంతో అధికారులు కంగు తిన్నారు. అయితే అధికారుల తప్పదం కారణంగానే వేమిరెడ్డి అలకకు కారణంగా చెబుతున్నారు. నెల్లూరు నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా సమీక్షా మండలి సమావేశంలో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి అవమానం జరిగిందని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. . రివ్యూ మీటింగ్‌లో హోస్ట్‌గా వ్యవహరించిన నెల్లూరు రూరల్ ఆర్డీవో ప్రత్యూష మంత్రులకు స్వాగతం పలికే కార్యక్రమంలో భాగంగా బొకేలు సమర్పించి వేమిరెడ్డి పేరును విస్మరించారు.

**మంత్రి సర్ది చెప్పినా...**

దీంతో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వేదికపై నుంచి అలిగి దిగి వెళ్లిపోయారు. దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వేదికపై నుంచి కిందకు వెళ్లి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని సముదాయించేందుకు ప్రయత్నించారు. అయినా ఆయన వినలేదు. స్టేజ్‌పై తనకు తగిన గౌరవం దక్కలేదని అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఎంపీ వెంట కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కూడా సభ నుంచి వెళ్లిపోయారు. వేమిరెడ్డి విషయంలో అధికారుల తీరును మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తప్పుబట్టారు. మరోసారి ఇలా జరగకూడదని కలెక్టర్, అధికారులను మంత్రి ఆదేశించారు. వేమిరెడ్డి అలగడం జిల్లా రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

## బ్యాటరీలు, బ్లేడ్లు ఎలా మింగావ్‌రా..! 15 ఏళ్ల బాలుడి కడుపులో 56 వస్తువులు



**హైదరాబాద్ పెన్ పవర్:**ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్‌కు చెందిన 15 ఏళ్ల బాలుడు విషాదకర రీతిలో ప్రాణాలు కోల్పోయాడు. వైద్యులు గంటలపాటు శ్రమించి అతని కడుపులోని 56 వస్తువులను తొలగించాక గంటల వ్యవధిలోనే మృత్యువాత పడ్డాడు. కళ్లముందే కొడుకు విలవిలలాడుతూ ప్రాణాలు వదిలాడని చెప్తూ మృతుని తండ్రి కంటతడి పెట్టుకున్నారు.హత్రాస్‌కు చెందిన సంచిత్ శర్మ మెడికల్ రిప్రజెంటేటివ్‌గా పని చేస్తున్నారు. ఆయన కుమారుడి పేరు.. ఆదిత్య. 15 ఏళ్ల వయస్సున్న ఈ బాలుడు స్థానికంగా తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. ఒకరోజు ఆదిత్యకి కడుపునొప్పి రావడంతో అతని తండ్రి హత్రాస్‌లోని స్థానిక ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడి వైద్యుల సలహా మేరకు అతన్ని జైపూర్‌లోని ప్రముఖ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం కాసేపు కోలుకున్నట్లు కనిపించిన బాలుడు.. నిమిషాల వ్యవధిలోనే ఆస్పత్రి ఆవరణలోనే తీవ్రమైన కడుపునొప్పితో విలవిలాడిపోయాడు. హుటాహుటీన కుటుంబసభ్యులు అతన్ని అలీగఢ్‌లోని ఒక ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరీక్షించిన అక్కడి వైద్యులు.. అల్ట్రాసౌండ్ టెస్టులు చేశారు. ఆ రిపోర్టులు చూశాక ఆశ్చర్యపోవడం వారి వంతైంది. అతని శరీరంలో దాదాపు 19 వస్తువులు ఉన్నట్లు తేలింది. దాంతో వారు అతన్ని నోయిడాలోని అధునాతన సదుపాయాలున్న మరో ఆస్పత్రికి రెఫర్ చేశారు. నోయిడా ఆస్పత్రికి వెళ్లాక అతనికి మరొక స్కాన్ నిర్వహించగా.. 56 వస్తువులు ఉన్నట్లు బయటపడింది. వెంటనే బాలుడిని ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు గత నెల(అక్టోబర్) 27న శస్త్రచికిత్స చేశారు. 8 మంది సభ్యులు గల వైద్య బృందం ఎన్నో గంటల పాటు శ్రమించి అతని కడుపులోకి 57 వస్తువులను తొలగించారు. వీటిలో బ్యాటరీలు, బ్లేడ్లు, గోర్లు సహా కొన్ని విదేశీ వస్తువులు ఉన్నాయి. ఎలాగోలా శస్త్రచికిత్స విజయవంతం కావడంతో బాలుడు ఆ సమయంలో ప్రాణాలతో బయటపడ్డాడు. ఈ సర్జరీ జరిగిన మరుసటి రోజే బాలుడు ప్రాణాలు వదిలాడు. శస్త్రచికిత్స అనంతరం బాలుడి గుండె వేగం అమాంతం పెరిగిపోవడంతోపాటు బీపీ కనిష్టస్థాయికి పడిపోయినట్లు బాలుడి తండ్రి తెలిపారు. కొడుకు కళ్లముందే ప్రాణాలు వదిలాడని చెప్తూ మృతుని తండ్రి కంటతడి పెట్టుకున్నారు. తన కొడుకును బ్రతికించేందుకు డాక్టర్లు ఎంతో శ్రమించారని.. కానీ, తన బిడ్డ విధి రాత బాగోలేదని వాపోయారు.

## విజయసాయిరెడ్డి ట్వీట్ పై సోమిరెడ్డి సెటైర్

**హైదరాబాద్ పెన్ పవర్:**రాష్ట్రంలో అధికారంలో ఉన్నది అన్న కాదు... శకుని... జగన్ మళ్లీ అధికారంలోకి వచ్చి, నేను కేంద్రమంత్రి అయితే కార్మికులకు కూడా సంస్థ లాభాల్లో వాటా ఇస్తానంటూ వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి ట్వీట్ చేయడం తెలిసిందే. దీనిపై టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సెటైర్ వేశారు. ఏందయ్యా విజయసాయిరెడ్డా... ఉత్త ఎంపీ అయితేనే మీరు, మీ వియ్యంకుడు సగం రాష్ట్రాన్ని దోచేశారు... ఇక కేంద్రమంత్రి అయితే ఈ రాష్ట్రంలో ఇంకేం మిగులుద్ది? అంటూ వ్యంగ్యం ప్రదర్శించారు.
అయినా, ఇంకా వైసీపీ బతికి బట్టకడుతుందని మీకు ఆశ ఉందా? అని సోమిరెడ్డి ప్రశ్నించారు. మొన్న కన్నతల్లే జగన్ రెడ్డి బతుకు బయటపెట్టిన తర్వాత కూడా ఇంకా ఎక్కడుందయ్యా మీ పార్టీ అంటూ ఎద్దేవా చేశారు.

# హైదరాబాద్ లో కుక్కల స్వైర విహారం.. బయటకు అడుగు పెట్టాలంటే వణుకు

**హైదరాబాద్ పెన్ పవర్:**హైదరాబాద్ లో వీధికుక్కలు భయపెడుతున్నాయి. ఇంటి నుంచి బయట అడుగు పెట్టాలంటేనే భయమేసే పరిస్థితి వచ్చింది. ఒకటి కాదు.. రెండు కాదు.. ఎక్కడ చూసినా.. ఏ వీధిలో చూసినా గుంపులు.. గుంపులు వీధికుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. బయటకు వచ్చిన వెంటనే అవి మీద పడి కరిచేస్తున్నాయి. ఒంటరిగా మహిళలు, వృద్ధులు, పిల్లలు బయటకు రావడానికే జంకుతున్నారు. ఒకవేళ పొరపాటున వస్తే కుక్కల బారిన పడి గాయాలపాలవుతున్నారు. దీంతో హైదరాబాద్ లో కుక్కలను పారదోలండయ్యా బాబూ అంటూ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ అధికారులను ప్రజలు వేడుకుంటున్నారు. తమ వీధికి మున్సిపాలిటీ కుక్కల వ్యాన్ వచ్చి కొన్ని నెలలవుతుందని తెలిపారు.



**బాలుడికి తీవ్ర గాయాలు...**

వీధి కుక్కల బారిన పడి తాజాగా బోరబండలో ఒక బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. అతడికి ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బాలుడి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు చెబుతున్నారు. ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రుల్లో ఎక్కువ మంది చిన్నారులు, వృద్ధులు, మహిళలు కుక్కల దాడిలో గాయపడి చికిత్స పొందేందుకు వస్తున్నారు. వందల సంఖ్యలో రోగులు వస్తుండటంతో రేబిస్ వ్యాక్సిన్ కూడా కొన్ని ఆసుపత్రుల్లో దొరకడం లేదు. బయట నుంచి తెచ్చుకోవాలంటూ ఆసుపత్రి సిబ్బంది చెబుతుండటంతో గాయపడిన వారి బంధువులు ఆవేదన చెందుతున్నారు. ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళ హైదరాబాద్ లో ఈ కుక్కల దాడి ఎక్కువగా ఉందని స్థానికులు చెబుతున్నారు.

**రాత్రి వేళలోనూ...**

ఏదైనా బజారు నుంచి తెచ్చుకోవాలనుకున్నా మహిళలు భయపడిపోతున్నారు. వాటి కోసం కుక్కలు వెంటపడి తరుముతున్నాయి. ప్రతి వీధిలోనూ పదుల సంఖ్యలో వీధికుక్కలు మహిళలు, చిన్నారులపై విరుచుకుపడిన సందర్భాలు ఇటీవల కాలంలో అనేకం ఉన్నాయి. ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా జీహెచ్ఎంసీ అధికారులు పట్టించుకోవడం లేదని, కుక్కల బెడద హైదరాబాద్ నగరంలో సమస్య మాత్రం చాలా తీవ్రంగా ఉందని చెబుతున్నారు. రాత్రి వేళ ఆ కుక్కల అరుపులతో నిద్ర కూడా పట్టడం లేదని, వీటిని ఇక్కడి నుంచి తరలించాలంటూ అనేక మంది మున్సిపల్ సిబ్బందికి మొరపెట్టుకుంటున్నారు. అయినా అధికారులు పట్టించుకోక పోవడంతో కుక్కల బెడద హైదరాబాద్ ను పట్టుకుని వేధిస్తూనే ఉంది.

# మరాఠా ఎన్నికల్లో కాంగ్రెస్ వెనకడుగు వేయడానికి కారణమిదేనా?

**హైదరాబాద్ పెన్ పవర్:**మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నాటికి కాంగ్రెస్ హైకమాండ్ కు అసలు తత్వం బోధపడినట్లు లేదు. ఇప్పటికే రెండు రాష్ట్రాల్లో అలివి కాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు అక్కడ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక చతికలపడుతుంది. కర్ణాటక, తెలంగాణలో ఆరు గ్యారంటీలంటూ ప్రజల వద్దకు వెళ్లింది. ప్రజలు కూడా కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నమ్మారు. హస్తం గుర్తుపైనే ఓటు వేశారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత బడ్జెట్ సక్రమంగా కేటాయించకపోవడంతో కొన్ని విమర్శలు తలెత్తుతున్నాయి. ఇష్టమొచ్చినట్లు ఫ్రీ అంటూ వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ పార్టీ ఆ యా రాష్ట్రాల్లో అభివృద్ధి పనులు చేయకపోవడం కూడా పార్టీకి ఇబ్బందికరంగా మారింది.

**కర్ణాటకలో చేతులెత్తేసి...**

కర్ణాటకలో చూసుకుంటే ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణంతో పాటు ఉచిత విద్యుత్తు అంటూ అనేక ఫ్రీలు ప్రకటించారు. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత గాని అసలు విషయం అర్థం కాలేదు. ఉన్న బడ్జెట్ మొత్తాన్ని వీటికే వెచ్చించాల్సి రావడంతో అభివృద్ధి పనులు అటకెక్కాయి. కనీసం రోడ్లు వేయడానికి కూడా నిధులు లేకుండా పోయాయి. ఏ అభివృద్ధి చేపట్టాలన్నా నిధుల లేమి వెక్కిరిస్తూ కనిపిస్తుంది. దీంతో ప్రజలు కూడా ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజులకే సర్కార్ పై అసంతృప్తి ఏర్పడింది. మొన్నటి పార్లమెంటు ఎన్నికల్లో ఈ విషయం స్పష్టమయింది. బడ్జెట్ చూసుకోకుండా అధికారంలోకి రావడమే లక్ష్యంగా స్థానిక నాయకత్వాలు చేస్తున్న ప్రయత్నాలు బెడిసికొడుతున్నాయి.



**గ్యారంటీలను అమలు చేయలేక...**

తెలంగాణలోనూ అంతే. ఒకటో రెండో గ్యారంటీలను అమలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ తర్వాత అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ఇచ్చిన హామీలను అమలు చేయలేక చేతులెత్తేస్తుంది. దీంతో విపక్షాలకు అడ్డంగా కాంగ్రెస్ పార్టీ దొరికి పోతుంది. వారి నుంచి విమర్శలకు సరైన జవాబు చెప్పే పరిస్థితి కూడా లేదు. హర్యానాలో ఇదే రకమైన హామీలు ఇచ్చినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ప్రజలు కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీలను నమ్మలేదు. ఎక్కువ మంది ప్రజలు ఉచితాలను వ్యతిరేకిస్తున్నట్లు హర్యానా ఎన్నికల ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి. దీంతో కాంగ్రెస్ పార్టీ మహారాష్ట్ర ఎన్నికల విషయంలో ఒకింత జాగ్రత్తలు తీసుకుంటుంది.

**ఉచిత హామీలను...**

మహారాష్ట్ర ఎన్నికల సందర్భంగా అలివి కాని హామీలు ఇవ్వకూడదని నిర్ణయించుకుంది కాంగ్రెస్ హైకమాండ్. మహారాష్ట్ర బడ్జెట్ చూసి కాని హామీలపై ఒక నిర్ణయానికి రాలేమని స్వయంగా కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే వెల్లడించడం ఒకరకంగా పార్టీలో సంచలన నిర్ణయమనే చెప్పవచ్చు. ఇది ఖర్గే ఆలోచన కాకపోవచ్చు. రాహుల్ గాంధీ సీరియస్ గా ఉచిత హామీలపై ఒక నిర్ణయానికి వచ్చినట్లుంది. అందుకే మహారాష్ట్ర ఎన్నికల్లో ఆచితూచి అడుగులు వేస్తుంది. మ్యానిఫేస్టో విడుదల విషయంలో ఒకవిధంగా వాస్తవాలు ప్రతిబింబించేలా ఉండాలని రాహుల్ గాంధీ నిర్ణయించారు. బడ్జెట్ చూసి హామీలను ప్రజల ముందుంచాలని రాహుల్ భావిస్తున్నారు. పార్టీ షార్ట్‌కట్ లో విజయం సాధించేకన్నా వాస్తవాలను ప్రజల ముందు ఉంచి వారి మద్దతు కూడగట్టాలన్న ప్రయత్నంలో రాహుల్ గాంధీ అన్నారు.

# స్వింగ్ స్టేట్స్ ఏమంటున్నాయి? భారత్ లో భారీ బెట్టింగ్ లు.. అమెరికాలో...

**హైదరాబాద్ పెన్ పవర్:** ఈనెల 5న అమెరికా అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. ఇంకా మూడు రోజులు మాత్రమే సమయం ఉంది. అయితే కమలా హారిస్, డొనాల్డ్ ట్రంప్ ఎవరన్న దానిపై భారీ స్థాయిలో బెట్టింగ్ లు జరుగుతున్నాయి. అమెరికాలోనే కాదు సుమా.. భారత్ లోనూ అమెరికా అధ్యక్ష ఎన్నికలపై జోరుగా బెట్టింగ్ లు జరుగుతున్నాయి. జ్యోతిష్యాలను కూడా పరిశీలించి మరీ బెట్టింగ్ లను కడుతున్నారట. లక్షల్లో బెట్టింగ్ లతో అనేక మంది పోటీ పడుతుండటంతో ఇప్పటికే కోట్లాది రూపాయల బెట్టింగ్ అమెరికా అధ్యక్ష ఎన్నికల విషయంలో భారత్ లో జరిగిందంటున్నారు. ఎక్కువ మంది తిరిగి డొనాల్డ్ ట్రంప్ అధ్యక్ష బాధ్యతలను చేపడతారని బెట్టింగ్ కడుతుండగా, కొద్ది మంది మాత్రమే కమలా హారిస్ పై బెట్టింగ్ కాస్తున్నారు.



**ఎన్నిక జరిగినా...?**

అమెరికా అధ్యక్ష ఎన్నికలు నవంబరు 5వ తేదీన జరగనున్నాయి. అయితే అధ్యక్షుడు మాత్రం జనవరిలో ప్రమాణ స్వీకారం చేస్తారు. అమెరికాలో పోలింగ్ అనేది నవంబర్ నెలలో తొలి మంగళవారం జరగడం సంప్రదాయంగా వస్తుంది. దేశ వ్యాప్తంగా ఒకే రోజు పోలింగ్ ను నిర్వహిస్తారు. మంగళవారమే ఓటింగ్ పెట్టడానికి కూడా బలమైన కారణం ఉంది. ఆదివారం లాంటి రోజు పోలింగ్ పెడితే ప్రార్థనలకే పరిమితమవుతారని, ఓటింగ్ పట్ల ఆసక్తి చూపరని భావించి మంగళవారాన్ని ఎంచుకున్నారు. అందుకే ఏరికోరి మంగళవారాన్ని ఎంపిక చేశారు. నవంబరు నెలలో తొలి సోమవారం తరువాత రోజైన మంగళవారమే పోలింగ్ జరుగుతుంది.

**స్వల్ప తేడాతోనే...**

రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా డొనాల్డ్ ట్రంప్, డెమొక్రాట్ల అభ్యర్థిగా కమలాహారిస్ బరిలో ఉన్నారు. సర్వేల్లో స్వల్ప తేడా మాత్రమే ఉంది. ఇప్పటికే ఆరు కోట్లకు మందికి పైగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. స్వింగ్ స్టేట్స్ గా ముద్రపడే ఏడు రాష్ట్రాలు అమెరికా అధ్యక్షుడు ఎవరో తేలుస్తాయి. స్వింగ్ స్టేట్స్ గా అరిజోనా, జార్జియా, మిచిగాన్, నెవాడా, నార్త్ కరోలినా, పెన్సిల్వేనియా, విస్కాన్సిన్ ఉన్నాయి. ఇక్కడ భారతీయులుకూడా అధికంగానే ఉన్నారు. ఇక్కడ ఎవరు అత్యధిక ఓట్లు సాధిస్తే వారిదే గెలుపు. ఇద్దరి మధ్య ఓట్ల తేడా స్వల్పంగా ఉండటంతో పోటీ ఆసక్తికరంగా మారింది. కేవలం ఇద్దరి మధ్య తేడా వివిధ సర్వేల్లో ఒక తేడా మాత్రమే ఉండటంతో ఎవరిది గెలుపు అన్నది చివరి వరకూ నిర్ణయించడం కష్టమే.

**భారతీయుల్లో ఆసక్తి...**

అమెరికా అధ్యక్ష ఎన్నికలపై యావత్ ప్రపంచం ఆసక్తిగా ఎదురు చూస్తుంది. అందులో భారతీయులు అధికంగా ఉండటం విశేషం. ఎందుకంటే ఎక్కువ మంది భారతీయులు అక్కడ స్థిర నివాసం ఉండటమే ప్రధాన కారణంగా చెప్పుకోవాలి. కొన్ని విషయాల్లో ట్రంప్ ఆధిక్యతలో ఉండగా, మరికొన్ని అంశాల్లో కమలా హారిస్ వైపు మొగ్గు చూపుతున్నారు. అందుకే భారత్ లోనూ బెట్టింగ్ లు అధికంగా జరుగుతున్నాయని చెబుతున్నారు. ఎవరు గెలిస్తే భారత్ కు లాభమో అంచనా వేసుకుని మరీ ఈ ఎన్నికల్లో భారతీయ ఓటర్లు అటు వైపు మొగ్గు చూపే అవకాశమున్నందున చివరి వరకూ గెలుపు ఎవరన్నది తేల్చడం కష్టంగానే ఉందన్నది అనేక విశ్లేషణలు వెల్లడిస్తున్నాయి.

# తిరుమలలో భక్తుల రద్దీతో అలెర్టయిన అధికారులు



**హైదరాబాద్ పెన్ పవర్:** తిరుమలలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. కొద్ది రోజులుగా భక్తుల రద్దీగా కొనసాగుతుంది. ఆదివారం కావడంతో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. తిరుమలలో గత కొద్ది రోజులుగా భక్తుల తాకిడితో రద్దీగా మారుతుంది. వీధులన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. మాడ వీధులన్నీ భక్తులతో కిక్కిరిసి పోయాయి. ఇక తరిగొండ వెంగమాంబ అన్నదాన సత్రం వద్ద కూడా ఉదయం నుంచి భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటంతో అధికారులు అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో పాటు వసతి గృహాలు దొరకడం కూడా ఆలస్యమవుతుంది. గంటల పాటు వసతి గృహాల కోసం వెయిట్ చేయాల్సి వస్తుంది. దీంతో భక్తులు ఎక్కువ మంది వసతి గృహాల కోసమే ఇబ్బంది పడుతున్నట్లు అధికారులు దృష్టికి రావడంతో సత్వరం చర్యలు ప్రారంభించారు. వరస సెలవులు రావడంతోనే భక్తుల రద్దీ ఎక్కువగా ఉందని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు చెబుతున్నారు. మరోవైపు కార్తీక మాసం ప్రారంభం కావడంతో భక్తులు అధికంగా వస్తున్నారంటున్నారు. మొన్నటి వరకూ వర్షాలకు భయపడి కొంత రద్దీ తగ్గినా, మళ్లీ ఒక్కసారిగా తిరుమలకు భక్తుల తాకిడి పెరగడంతో అధికారులు అందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు.

**అన్ని కంపార్ట్ మెంట్లలో...**

తిరుమలలో ఈ నె 5న నాగులచవితి సందర్భంగా శ్రీవారికి పెద్దశేష వాహనసేవ జరుగుతుందని అధికారులు తెలిపారు. 8న పుష్పయాగానికి అంకురార్పణ జరుగుతుందని, 9న మలయప్పస్వామికి పుష్పార్చన ఉంటుందని, ఈనెల 13న సూర్యోదయానికి ముందు శ్రీదేవి భూదేవి సమేతుడైన ఉగ్రశ్రీనివాసమూర్తి తిరుమాడ వీధుల్లో ఊరేగనున్నారని అధికారులు తెలిపారు. ఈనెల 15వ తేదీన కార్తీక పౌర్ణమి సందర్భంగా గరుడు వాహనంపై శ్రీవారి దర్శనం ఉంటుందని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు తెలిపారు. ఈరోజు తిరుమలలోని వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లోని అన్ని కంపార్ట్ మెంట్లలో భక్తులు వేచి ఉన్నారు. క్యూ లైన్ బయట వరకూ విస్తరించి ఉంది. ఈరోజు ఉచిత దర్శనం క్యూ లైన్ లో ఉన్న భక్తులకు శ్రీవారి దర్శనం పద్దెనిమిది గంటల సమయం పడుతుందని అధికారులు తెలిపారు. టైమ్ స్లాట్ దర్శనానికి ఐదు గంటల సమయం పడుతుంది. మూడు వందల రూపాయల ప్రత్యేక దర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసిన భక్తులకు శ్రీవారి దర్శనం మూడు నుంచి నాలుగు గంటల సమయం పడుతుందని అధికారులు తెలిపారు. నిన్న తిరుమల శ్రీవారిని 80,706 మంది భక్తులు దర్శించుకున్నారు. వీరిలో 36,829 మంది భక్తులు తమ తలనీలాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. నిన్న తిరుమల శ్రీవారి హుండీ ఆదాయం 3.52 కోట్ల రూపాయలు వచ్చిందని అధికారులు తెలిపారు.

## ఎంతకు తెగించార్రా.. గాంధీ తాత నోట్లో టపాసులు పెట్టి కాల్చడం ఏంట్రా..



**హైదరాబాద్ పెన్ పవర్:** నేటి తరం యువతకు ఏది మంచి.. ఏది చెడు అన్నది బొత్తిగా తెలియడం లేదు. ఒకవేళ పెద్దోళ్లు నాలుగు మంచి మాటలు చెపుదామన్నా ఎవరూ ఆలకించరు. నీకే తెలుసులే.. నువ్వెంది మాకు చెప్పేది అన్నట్లుగా లుక్కులు ఇస్తారు. ఎంత ఎర్రి కాకపోతే, దేశ జాతిపిత మహాత్మ గాంధీ నోట్లో టపాసులు పెట్టి కాలుస్తారు చెప్పండి. ఈ ఘటన మరెక్కడో జరిగింది కాదు.. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహా నగరంలోనే ఇది వెలుగు చూసింది. దీపావళి పండగరోజు నగరమంతా కుటుంబసభ్యులతో కలిసి సరదాగా టపాసులు కాలిస్తే.. కొందరు ఆకతాయిలు మాత్రం వెర్రి చేష్టలతో బాణసంచా కాల్చారు. మహాత్మా గాంధీ విగ్రహం నోట్లో టపాసులు(లక్ష్మి బాంబులు) పెట్టి కాల్చారు. పైగా తామేదో దేశాన్ని ఉద్ధరించే పని చేసినట్లు, ఈ తతంగాన్నంతా వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఆ వీడియో నెట్టింట వైరల్ గా మారింది. కంటోన్మెంట్‌లోని బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. వీడియో వైరల్ అవ్వడంతో విచారణ చేపట్టిన బోయిన్ పల్లి పోలీసులు కొందరు యువకులను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. వీరిలో చాలా మంది మైనర్లు ఉండడంతో వారికి కౌన్సిలింగ్ ఇచ్చి వదిలేసినట్లు తెలుస్తోంది. ఇలాంటి ఘటనలు శాంతి, అహింసకు ప్రతీక అయిన గాంధీ వారసత్వాన్ని అవమానించడమేనని ప్రజలు వాపోతున్నారు. పునరావృతం కాకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## సాఫ్ట్‌వేర్ ఎంప్లాయ్ సినిమాకెళ్లి వచ్చేసరికి.. ఇంట్లో అంతా అయిపోయింది




**హైదరాబాద్ పెన్ పవర్:** సంగారెడ్డి జిల్లా ఆదివారం ( నవంబర్ 3) దొంగలు బీభత్సం సృష్టించారు. భానూర్ గ్రామంలోని లైఫ్ స్టైల్ డ్రీమ్ హోమ్స్ లోని ఓ ఇంట్లో భారీగా బంగారం, వెండి లూటీ చేశారు దొంగలు. బాధితులు సినిమా చూడటానికి వెళ్లి తిరిగి ఇంటికి వచ్చే సరికే.. దొంగలు తాళం పగులగొట్టి బీరువాలో ఆభరణాలు చోరీ చేశారు. దుండగులు 25 తులాల బంగారం, 10 తులాల వెండి, రూ.5 వేల నగదుతో పాటు 3 ఖరీదైన వాచీలు ఎత్తుకెళ్లారు. బిడిఎల్ భానూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లైఫ్ స్టైల్ డ్రీమ్ హోమ్స్ కాలనీ – 342 ఫ్లాట్ లో నివాసముంటున్న సాఫ్ట్ వెర్ ఉద్యోగి నందారపు శరత్ ఇంట్లో చోరీ జరిగింది. ఆదివారం కదా అని.. బాధితుడు కుటుంబంతో సరదాగా సినిమాకి వెళ్లాడు. వచ్చి చూసే సరికి దొంగలు రూ.25లక్షల విలువైన వస్తువులను చోరీ చేశారు. సంఘటన స్థలానికి అడిషనల్ ఎస్పీ సంజీవ రావు వచ్చి కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

